నేడు బండారి లక్ష్మారెడ్డికి సన్మాన సభ

మల్లాపూర్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి సన్మాన కార్యక్రమాన్ని నాచారం ఏఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ తెలిపారు. ఈ సన్మాన సభకు నాచారం డివిజన్‌లోని అన్ని కుల సంఘాలు బస్తీ సంఘాలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు అపార్టుమెంట్ వాసులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ప్రతిభ వెలికితీసేందుకే ఆటల పోటీలు



బోడుప్పల్: ఆటల పోటీల్లో విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని బచ్‌పన్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజనల్ డైరెక్టర్ రూపారెడ్డి అన్నారు. బోడుప్పల్ బచ్‌పన్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఇంటర్ స్కూల్ కాంపిటేషన్స్ పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు బ్రాంచీలకు చెందిన విద్యార్థులకు స్పోర్ట్స్, అకాడమిక్స్, ఫైన్‌ఆర్ట్స్ విభాగాల్లోని పోటీలు నిర్వహించినట్లు వెల్లడించారు. పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల్లో ప్రజ్ఞాపాటవాలను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. బాల్యంలోనే ఇలాంటి పోటీల్లో సరైన శిక్షణ ఇస్తే ఉన్నతంగా రాణిస్తారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీలిమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం అభినయ కూచిపూడి కళాక్షేత్రం గురువర్యులు పావని శ్రీలత శిష్యబృదంచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఎంతగానో అలరించింది.

ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం



ఉప్పల్: ఉప్పల్ ఆర్టీసీ బస్టాప్‌లో మహాలక్ష్మీ ఉచిత బస్ సౌకర్యాన్ని మల్కాజిగిరి ఏసీపీ చంద్రశేఖర్, ఉప్పల్ డిపో మేనేజర్ శ్రీనివాస్‌తో కలిసి శనివారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజా సంక్షేమ పాలన మొదలైంది

టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు హామీల్లో మహాలక్ష్మీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రవేశపెట్టిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ వైద్య ఖర్చుల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారని, ప్రజా సంక్షేమ పాలన మొదలైదని ఆయన అన్నారు. ఉప్పల్ డిపో వద్ద శనివారం కేక్ కట్ చేసి సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. వంద రోజుల్లో హామీలన్నీ అమలు అవుతాయని, ఇది ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి, నాయకులు కొత్త కిషోర్‌గౌడ్, రాపోలు రాములు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, దానగల్ల యాదగిరి, బూక్యా మణిరాం నాయక్, శ్రీలత బద్రు నాయక్, కొత్త దుర్గమ్మ, పొద్దుటూరి శోభారాణి, సుధాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జంగారెడ్డి జంట కార్పొరేషన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీపీఎస్‌లో ఫెరియా వైఫియాస్టా

మల్లాపూర్: నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన ఫెరియా వైఫియా కార్యక్రమం శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వారం రోజులుగా చేపట్టిన ఐఐఎఫ్‌బీఎం, ఎపిస్టేమియా, కాస్మోనియా, యూత్ పార్లమెంట్, ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్‌తో కూడిన కార్యక్రమాలు కొనసాగాయి. ముగింపు కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ కె. సోమశంకర్, అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి శ్రీవల్లి రష్మిక, నాచారం డీపీఎస్ స్కూల్ పూర్వ విద్యార్థిని, హీరోయిన్ శివాని రాజశేఖర్ హాజరయ్యారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మల్కా కొమురయ్య, స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఉచిత ప్రయాణం ప్రారంభం



మేడ్చల్: ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో కలిపించిన ఉచిత ప్రయాణం సేవలను మేడ్చల్ లో ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. మేడ్చల్ డిపోలో బస్సులను అందంగా అలంకరించి సోనియా గాంధీ బర్త్ డే సందర్భంగా కేక్‌లు కట్ చేసి బస్సులను ప్రారంభించారు. వజ్రేష్‌యాదవ్, నక్క ప్రభాకర్‌గౌడ్, కౌన్సిలర్లు సరితా మల్లేష్‌గౌడ్, చాపరాజు, భవాని రాఘువేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ ఉన్నారు.

మహాలక్ష్మి.. హ్యాపీ..





- ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై సంతోషం
- ఉద్యోగాలు చేసుకునేవారికి ఎంతో మేలు
- ప్రతినెలా కొంత పొదుపు చేసుకునే అవకాశం

కాప్రా: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నుంచి ప్రారంభమైంది. కాప్రా సర్కిల్‌లో కుషాయిగూడ బస్సు డిపో పరిధిలోని ఈసీఐఎల్ బస్ టెర్మినల్‌లో కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్ట్, సఖీ సెంటర్ ఇన్‌చార్జి పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలకు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించడంపై మహిళలు, విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నెలవారి ఖర్చులో భాగంగా ప్రయాణానికి కొంత మేర పొదుపు చేసుకోగలమని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినులు నెలవారి బస్‌పాస్ ఖర్చు ఆదా అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. డిపో మేనేజర్ చంద్రకాంత్, అసిస్టెంట్ మేనేజర్ రజిత, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతినెలా కొంత ఆదా



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతో సంతోషంగా ఉంది. నెలవారి ఖర్చులో దాదాపు రూ.వెయ్యి నుంచి రూ.2 వేలు వరకు ప్రయాణానికే ఖర్చు చేస్తున్నాం. ఇప్పుడు ఉచిత ప్రయాణంతో ఆ డబ్బును మిగుల్చుకోగలం. సామాన్య మహిళలకు ఈ పథకం ఎంతో ఊరటనిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో ఒకటైన ఉచిత ప్రయాణం అమలు చేయడం అభినందనీయం.

– శ్రీవల్లి, ప్రయాణికురాలు, ఈసీఐఎల్

చాలా మంచి పథకం



ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో సామాన్యులకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ పథకం విద్యార్థులకు మరింత సంతోషాన్ని ఇస్తుంది. ప్రతి నెలా దాదాపు వెయ్యి నుంచి రూ.1200 వరకు మా తల్లిదండ్రులకు ఆదా అవుతుంది. ఇలాంటి పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం చాలా మంచి పథకం తీసుకొచ్చింది.

– హేమ, విద్యార్థిని, ఈసీఐఎల్

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం చాలా సంతోషంగా ఉంది. పేద, మధ్యతరగతి మహిళలకు ఈ పథకంతో ఎంతో మేలు జరుగుతుంది. ప్రతి నెలా డబ్బులు ఆదా అవుతుంది. ఈ పథకం ప్రవేశపెట్టినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. – సుష్మిత, విద్యార్థిని, మేడిపల్లి

విద్యార్థినులకు సేవింగ్



ఉచిత ప్రయాణంతో పేద విద్యార్థినుల తల్లిదండ్రులకు ఎంతో ఊరట కలిగిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యంతో నెలవారి బస్‌పాస్ ఖర్చు మిగులుతుంది. ఆ డబ్బులతో నోట్‌బుక్స్ కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఆదా అయిన డబ్బులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. ఇలాంటి పథకం పేద మహిళలకు ఎంతో ఉపయోగం.

– శైలజ, విద్యార్థిని, కుషాయిగూడ.

ఏ ప్రభుత్వం చేయలేదు



ఇప్పటి వరకు మహిళలకు ఏ ప్రభుత్వం ఉచితంగా ప్రయాణం కల్పించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండు రోజుల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ పథకం ద్వారా పేద మహిళలకు కొంత మేర ఆర్థిక భారం తగ్గుతుంది. ఈ పథకాన్ని కొనసాగించాలి.

– నాగమణి,
ప్రయాణికురాలు, నాచారం

టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



భాష్యం విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో భాష్యం సంస్థల నిర్వాహకులు

గౌతంనగర్: 10వ తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురికాకుంగా 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని భాష్యం విద్యా సంస్థల నిర్వాహకులు రామకృష్ణ అన్నారు. శనివారం మల్కాజిగిరిలోని లక్ష్మీసాయి గార్డెన్స్‌లో 7 బ్రాంచ్‌లకు చెందిన 10వ తరగతి భాష్యం సంస్థల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాష్యం విద్యా సంస్థలు వ్యవస్థపకులు రామకృష్ణ తనయుడు సాకేత్, సీఈఓ చైతన్య, జోనల్ ఇన్‌చార్జి మార్కెండేయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ శ్రేణులు

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గం నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ మల్లన్న స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. మల్కాజిగిరి బీఆర్ఎస్ కార్పొరేటర్‌లు, భర్తలు, నాయకులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నంబర్ నుంచి మైనంపల్లి అనుచరులు బెదిరింపులకు గురి చేస్తున్నారని చేసిన ఆరోపణపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. మైనంపల్లి హన్మంతరావు స్థాయిని తగ్గించేలా చేసే ఈ చర్యలను ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఎస్సార్ ప్రసాద్, చిన్నారెడ్డి, బి–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మోతే సాయికుమార్, ఇందిరా, చంద్రశేఖర్, బికే. శ్రీనివాస్, చాకో, ప్రభావతి, ఆర్వరాజు, జయప్రకాష్, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



జేకే కాలనీలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్



ఈసీఐఎల్ చౌరస్తాలో మహిళా ప్రయాణికులకు స్వీట్లు పంచుతున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన రోజును శనివారం అన్ని ప్రాంతాల్లో నాయకులు ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పలు ప్రాంతాల్లో పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. పలుచోట్ల కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు.



బోడుప్పల్‌లో సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు



వెంకటాపురంలో డివిజన్‌లో..



ఘనంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప పడిపూజలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ గ్రీన్ గోల్డ్ అపార్ట్‌మెంట్‌లో రాజు గురుస్వామి లక్ష్మీల ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తి పాటలు, భజనలు ఆకట్టుకున్నాయి. అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం జరిగింది. అయ్యప్ప స్వాములతోపాటు వెంకటేష్‌యాదవ్, బికే. శ్రీనివాస్, సంతోష్ రాందాస్, సిరిగిరి రాజు, రాంచందర్, మోహన్‌రాజ్, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



